కర్నూలు । నంద్యాల
వార్త
7 మే , 2024 మంగళవారం పేజీలు 4

# అందరం కలిసి రాష్ట్రాన్ని.. కాపాడుకుందాం..!

**- వైసీపీని వీడి టిడిపి పార్టీలో చేరిన యువకులు - టిడిపి అభ్యర్థి టీజీ భరత్**

**కర్నూలు న్యూసిటి, మే 6, ప్రభాతవార్త:** అందరం కలిసికట్టుగా ఉండి రాష్ట్రాన్ని కాపాడుకుందామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ ్యర్థి టీజీ భరత్ అన్నారు. తెలుగుయువత నగర అధ్యక్షుడు శివ ప్రసాద్ అధ్వర్యంలో 14వ వార్డు వైసీపీకి చెందిన షేక్ బాబు, తెలుగు చందు, షేక్ అబేద్, షేక్ అక్బర్, మాలిక్, షేక్షాతో పాటు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టీజీ భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఈఐదు సంవత ్సరాల్లో రాష్ట్రం అల్లకల్లోలం అయిందన్నారు. పన్నులు, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వైసీపీ పాలన చూసి ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఇక కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల సమస్యలన్ని తీర్చి నగరాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. నగరంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తానని హామి ఇచ్చారు. గౌండా, ఎలక్ట్రిసిట్, ప్లంబర్ కార్మికులకు నిత్యం పనులు దొరికేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న తనను ప్రజలందరు దీవించి ఎమ్మెల్యేను చేయాలని కోరారు. తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవ కాశం ఇస్తే తన పనితీరు ఏంటో చేసి చూపి స్తానని తెలిపారు.ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.



ఈకార్యక్రమంలో తెలుగు యువత పాం ్లమెంటు అధ్యక్షులు అబ్బాస్, టిడిపి నాయ కులు తెలుగు మహేష్, రఘునాథ్ సింగ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని.. సులభతరం చేయాలి..!

**- జిల్లాలో 20 వేలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు ధరఖాస్తు**

**కర్నూలు విద్య, మే 6, ప్రభాతవార్త:** పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించిన సమాచారం నిబంధనలు ఓటు వేసే పద్ధతి, అవసరమైన పత్రాలు తేదిలపై స్పష్టమైన వివరాలపై ఎన్నికల సంఘం అవగాహన కార్యక్రమాలు చేయాల్సిందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో 46వ వార్డు నరసింహారెడ్డినగర్ తన కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌లో చెల్లని ఓట్లను తగ్గించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 5 లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్లకు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో కర్నూలు జిల్లాలో 20 వేల మందికిపైగా పోలింగ్ సిబ్బంది అధికారులు ధరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక మంది ఓటు వేయకుండా వెనుతిరిగే పరిస్థితులు దాపురించాయన్నారు. ప్రతిసారి ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్‌లో చెల్లని ఓట్ల శాతం ఉంటుందని ఈసారి కూడ అలాగే జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో చెల్లని ఓట్లను తగ్గించేందుకు ఎన్నికల సంఘం అవగాహన కార్యక్రమాలు చేసి ఉంటే బాగుండేదని పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించిన సమాచారం, నిబంధనలు ఓటు వేసే పద్ధతి అవసరమైన పత్రాలపై స్పష్టమైన వివరాలను ఎన్నికల అధికారులు విడుదల చేయాల్సిందని పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని సులభతరం చేయడం ఎంతో మేలు అవుతుందని చెప్పారు.



# పాణ్యం భూకబ్జాదారునికి.. బుద్ధి చెప్పండి..!

- వైసీపీకి ఒక అవకాశం ఇచ్చి తప్పుచేశారని మరోసారి అవకాశం ఇచ్చి తప్పుచేయవద్దు
- పాణ్యం సభలో నారా చంద్రబాబు నాయుడు



**పాణ్యంలో పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం చూపని వైసీపీ ప్రభుత్వానికి భూకబ్జాదారుని కాటసాని బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. చెన్నమ్మ సర్కిల్ ప్రజాగళం సభలో గౌరిచరితారెడ్డి, బైరెడ్డి శబరిలు పాల్గొన్న సభలో చంద్రబాబు భూహక్కు పత్రాన్ని తగలబెట్టారు. ఇదే యాక్టు అమలులోకి వస్తే ప్రజలు తమ ఆస్తులపై హక్కులు కోల్పోతారని మాజీ అధికారి పివి రమేష్ కూడ టైటిలింగ్ యాక్టుకు ఒక బాధితుడే అని అన్నారు. ఒక ఐఏఎస్ అధికారి పరిస్థితే ఇలా ఉంటే ఒక సామాన్యుని పరిస్థితి ఎలా ఉంటుందో ఉహించలేమని నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు.**

**కర్నూలు న్యూసిటి, మే 6, ప్రభాతవార్త:** అలాగే పాణ్యం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరిచరితారెడ్డిని, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని అదరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గౌరు చరితారెడ్డి, బైరెడ్డి శబరిలు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో చంద్రబాబు నాయుడు పరిశ్రమల హాబ్ తీసుకువస్తే వైసీపీ ప్రభుత్వం వాటి అభివృద్ధిని పట్టించుకోకుండా పరిశ్రమలు రాకుండా తన్ని తరిమేసిందని విమరి ్శంచారు. ఈసమస్యలన్నింటిని పరిష్కరించాలంటే చంద్రబాబును మళ్లీ సిఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. స్పందించిన చంద్రబాబు మాట్లాడుతూ హంద్రీనీవా కాల్వ ద్వారా ఓర్వకల్లు మండలానికి నీరు సరఫరా చేసి పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకొని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామి ఇచా ్చరు. అలాగే కల్లూరు అర్బన్ ప్రాంతానికి ఎత్తిపోతల ద్వారా ప్రతిరోజు తాగునీరు అందిస్తామని హామి ఇచ్చారు. కేజీఎఫ్ సినిమాలాగ ఇక్కడ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్ని రకాల భూములు కబ్జాచేస్తున్నారని వివరించారు. కల్లూరు అర్బన్ 524 సర్వేనం.లో వక్ ్ఫబోర్డు భూమిని గజ్జెల కొండలో అక్రమ గ్రావెల్‌ను తరలించడంతోపాటు జగన్నాథ గుట్ట భూములు, తారకేశ్వరస్వామి భూమి,జర్నలిస్టుల స్థలాలు కబ్జాచేసిన ఘనత కాటసానికే దక్కిందన్నారు. కాటసాని అక్రమాలను వెలికితీసి ప్రచురిస్తే ఈనాడు దినపత్రిక కార్యాలయంపై దాడులు చేసి భయభంత్రాలకు గురిచేసిన చరిత్ర వైసీపీ నాయకులదే అన్నారు. ఓర్వకల్లు పరిశ్రమల హాబ్‌ను అభివృద్ధిని చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అందుకోసం గత పాలనలో ఓర్వకల్లును పరిశ్రమల హాబ్‌గా ప్రారంభించి ఎన్నోపరిశ్రమలకు భూములు కేటాయించడం జరిగిందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి జాతీయ రహదారికి పక్కనే ఏయిర్ పోర్టు నిరి ్మంచాలని తెలిపారు. కానీ ఆ తరువాత వచ్చిన వైసీపీ పరిశ్రమలను రాకుండా చేసిందని వచ్చిన ఆమరరాజ పరిశ్రమను తన్ని తరిమేసిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ ్చిన వెంటనే మెగా డిఎస్సీ పై తొలిసంతకం చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ప్రతి ఏడాది పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను నిర్వహిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, జనసేన నాయకులు చింతా సురేష్‌బాబు, బిజెపి నాయకులు జిహెచ్ నాగరాజు, టిడిపి అబ్జర్వర్ వైకుంఠం చౌదరి, యువనాయకుడు గౌరు జనార్థన్‌రెడ్డి, పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి, ప్రభాకర్‌యాదవ్, డి రామాంజనేయులు, కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడదెబ్బకు వృద్ధురాలు మృతి



**ప్యాపిలి మే 6ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రగుంట్లపల్లెకు చెందిన మన్నెపు చెన్నమ్మ(85) అనే వృద్ధురాలు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఎండవేడికి తట్టుకోలేక వడదెబ్బకు గురై కోలుకోలేక ఇంటిలోనే మృతి చెందిందని పేర్కొన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని, ప్రజలు తగు జాగ్రత్తలను పాటించాలని, అత్యవసర సమయాలలో మాత్రమే ఇంటి నుండి బయటకు రావాలని కోరారు.

# శ్రీనివాసులు మృతికి.. బీసీ ఇందిరారెడ్డి సంతాపం



**బనగానపల్లెరూరల్, మే6, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం లోని తెలుగుపేటకు చెందిన ఫైరింజన్ ఆఫీస్‌లో పనిచేసే బొల్లం శ్రీనివాసులు (47) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి శ్రీనివాసులు నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తదనంతరం బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు కుటుంబానికి తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని బీసీ ఇందిరారెడ్డి భరోసానిచ్చారు.

# పోస్టల్ బ్యాలెట్ ఇవ్వండి..!?

**- నిరాకరించిన ఉపాధ్యాయులు**



**నంద్యాల జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారం రాజకీయ నాయకులు, ఉపాధ్యాయుల మధ్య చర్చలు వాదోప.. వాదాలు జరిగాయి. ఉపాధ్యాయ సంఘాల్లోని ఒక సంఘం నాయకులు అనుకూలంగా చక్రం తిప్పేందుకు ప్రయత్నించారు. మీ ఓటరు ఎపిక్‌కార్డు, మీకు వచ్చిన డ్యూటి కాపీ జిరాక్స్‌లు ఇవ్వాలని కండిషన్ పెట్టారు. ఈకాగితాలు ఇవ్వడం మూలం మేం బదలాం అవుతామని భావించి.. మేం ఓటును అమ్ముకోము అంటూ ఖరాఖండిగా చెప్పడంతో రాజకీయ నాయకులు ఊపిరి సలపలేదు.**

**నంద్యాల విద్య, మే 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో అటు వైసీపీ, ఇటు కూటమి రెండు పార్టీలు బలంగానే కనిపిస్తున్నాయి. ఫలితాలపై ఇది అంచనా అని చెప్పలేనిపరిస్థితి ఉంది. ఈనేపధ్యం లో అభ్యర్థులు అతి తక్కువ ఓట్లతో గెలిచే నియోజకవర్గాల్లో ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్లు కీలకం కానున్నాయి. ఈసారి పోస్టల్ బ్యాలెట్ల కోసం నంద్యాల జిల్లాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ ఎత్తున ధరఖాస్తు చేసుకున్నారు. సోమవారం ఉదయం నుండి పోలింగ్ కేంద్రాల వద్ద ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఓట్లు వేయడానికి మండుటెండలు సైతం లెక్కచేయక భారీగా ఓట్లు వేశారు. కొంత మందికి నంద్యాల జిల్లా నుంచి కర్నూలు జిల్లాకు ఎన్నికల విధులు వేశారు. డ్యూటి ఉన్న నియోజకవర్గంలో పేర్లు లేకపోవడంతో పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారం గందరగోళంగా తయారయింది. ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత ఆర్‌ఓలకు ఉపాధ్యాయ సంఘాలు విన్నపాలు చేసుకుంటున్నాయి. ప్రధానమంత్రి పర్యటన రాష్ట్రంలో ఉన్నందున నంద్యాల జిల్లా పోలీసులు బందోబస్తుకు వెళ్లేందుకు ఉత్తర్వులు రావడంతో వారు సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలీసులతో పాటు ఎన్‌జిఓలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఓట్లు వేయడం విశేషం. 7, 8 తేదిల్లో కూడ వీరంతా ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వడంతో మరికొంత మంది ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. నంద్యాల మున్సిపల్ హైస్కూల్‌లో ఉదయం 11 గంటలకు కూడ పోలింగ్ ప్రారంభం కాకపోవడం విశేషం. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికి అధిక సంఖ్యలోపోస్టల్ బ్యాలెట్లు నమోదు కావడం ఏ పార్టీకి ముప్పు కలుగుతుందోనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# పొరపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించండి

**: కలెక్టర్‌ను అభినందించిన స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా**

**కర్నూలు, మే 06, ప్రభాతవార్త :** ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా బాధ్యతతో ఎన్నికల విధులను నిర్వహించాలని స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికల నిర్వహణపై జనరల్ అబ్జర్వర్లు, జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్‌లతో కలిసి స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా మాట్లాడుతూ భద్రతా పరంగా తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. చెక్ పోస్టులలో విధులు నిర్వహిస్తున్న వివిధ రకాల టీమ్‌లకు వాష్ రూమ్ సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈవిఎమ్ కమిషనింగ్ పనులు ఏ విధంగా జరిగాయి ? పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు ఏ విధంగా కల్పించారు ? వెబ్ కాస్టింగ్ ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు ? ఇప్పటివరకు ఎంత నగదును, లిక్కర్, బంగారం సీజ్ చేశారు ? బైండోవర్ కేసులు ఎన్ని నమోదు చేశారు ? తదితర వివరాలను కలెక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని ఈ సందర్భంగా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ కలెక్టర్‌ను అభినందించారు. తొలుత జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన జిల్లాలో ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కర్నూలు జిల్లాలో



మొత్తం 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 2204 పోలింగ్ కేంద్రాలు (ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలలో కలిపి) ఉన్నాయని, సంబంధిత పోలింగ్ కేంద్రాలలో లే అవుట్ ప్లాన్ కూడా సిద్ధం చేసుకున్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ పోలింగ్ కేంద్రం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. స్వీప్ యాక్టివిటీ కార్యక్రమాలు నిర్వహించడంలో ప్రత్యేక దృష్టి సారించి పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వల్నరబిలిటీ మ్యాపింగ్, ట్రాన్స్పర్టేషన్ కమ్యూనికేషన్ ప్లాన్, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్విలియన్స్ టీమ్ లు నిర్వహిస్తున్న విధుల గురించి, పోలింగ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల గురించి, సువిధ లో ఇస్తున్న అనుమతుల గురించి, సి విజిల్ యాప్ గురించి, పోలింగ్ రోజున చేయనున్న ఏర్పాట్ల గురించి, ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేస్తున్న ఏర్పాట్ల గురించి, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తీసుకుంటున్న సెక్యూరిటీ గురించి పిపిటి ద్వారా కలెక్టర్ వివరించారు. సమావేశంలో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారిఖ్ అలీ, పోలీసు పరిశీలకులు ఉమేష్ కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆర్.ఆర్.ఎన్.శుక్లా, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు..

# జొన్న పిలకలు తిని 24 గేదెలు మృతి..!

**- మరో 36 అస్వస్థత - లక్షల్లో నష్టం వాటిల్లిందని రైతుల అరణ్యరోదన**
**- శతవిధాలా ప్రయత్నం చేస్తున్న పశువైద్యులు**

**బేతంచెర్ల,మే6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంపెండేకల్ గ్రామానికి చెందిన గేదెలు పశుగ్రాసం కోసం ఊరి సమీపంలోని సుంకులమ్మ గుడి వద్ద ఉన్న పొలంలో జొన్న మొక్క పిలకలు తిని(నామ్‌గొని) 24 గేదెలు మృతి చెందగా మరో 36 గేదెలు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు గ్రామంలో ఉన్న గేదెలన్నింటిని అదే గ్రామానికి చెందిన జయరాముడు అనే వ్యక్తి కాపలా కాస్తూ ఉంటాడు. ఇందులో భాగంగా గ్రామ సమీపంలోని సుంకులమ్మ గుడి వద్ద గల కోసిన జొన్న చేనులో పశుగ్రాసం కోసం వదిలాడు. ప్రధాన పంట కోసిన తరువాత మిగిలిన దంటుకు వచ్చే జొన్న పిలకలు అధికంగా తినడంతో గేదెలు తీవ్ర అస్వస్థతకు గురై పొలంలోనే ఎక్కడపడితే అక్కడ కుప్పకూలాయి. ఇది తెలుసుకున్న గ్రామస్థులు, రైతులు సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా పదుల సంఖ్యలో గేదెలు మృతి చెంది ఉండడంతో తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. మిగిలిన వాటిని దక్కించుకునేందుకు గ్రామంలోకి తరలించుకుని వచ్చి చికిత్స చేస్తున్న కళ్లెదుటే గేదెలు మృతి చెందుతుండడంతో రైతులు అరణ్యరోదన చేశారు.



గ్రామానికి చెందిన తెలుగు లక్ష్మణస్వామి, తిరుమలయ్య, బలిజ రామస్వామితోపాటు పలువురు రైతుల గేదెలు ఇప్పటికే మృతి చెందాయి. పశువైద్యులు వైద్యం చేస్తున్నప్పటికి కోలుకోలేక పలు గేదెలు మృతి చెందాయి. ఇప్పటికి ఆ సంఖ్య 24కు చేరుకుంది. తెల్లవారేసరికి



ఇంకెన్ని గేదెలు మృతి చెందుతాయోనని గేదెల పెంపకందారులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యులు చికిత్సలు అందిస్తూనే ఉన్నారు. ఈ ఘటనతో లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బొమ్మలు రైతు ఆస్తుల.. పుస్తకాలపై ఉండవు..!

**- సీఎం జగన్ నిర్లక్ష్యం ఖరీదు...? : మాండ్ర శివానందరెడ్డి**



2లో

**మిడుతూరు, మే06, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రైతులతో పాటు ఎవరి ఆస్తి పత్రాలపై, పాసు పుస్తకాలపై ఎవరి బొమ్మలు, ముఖ చిత్రాలు ఉండని నంద్యాల పార్లమెంట్ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం మిడుతూరు మండలంలోని కలవం దలపాడు, 49బన్నూరు, దేవ నూరు, చింతలపల్లి, కాజీపేట గ్రామాల్లో మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యలు రోడ్‌షో నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ పూర్వీకులు సంపాదించిన ఆస్తులు, చర స్థిర ఆస్తులపై సీఎం జగన్ హక్కులు పొందేందుకు దొడ్డి దారిన ప్రయత్నం చేస్తున్నాడని, దీనికి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎందుకంటే త్వరలో టీడీపీ పార్టీ అధికారంలోకి రానున్నందున వైకాపా జిమ్మిక్కులు ఇక పని చేయవన్నారు. రాష్ట్ర ప్రజల ఆస్తులను సొంతం చేసుకునేందుకు వైకాపా ప్రభుత్వం కుట్ర పన్నిందని, మనమంతా కలిసి ఇలాంటి వారిని ధీటుగా ఎదుర్కొనేందుకు ఓటుహక్కుతో తరిమికొట్టాల్సిన అవసరం ఆసన్న మయ్యిందన్నారు. వైకాపా ప్రభు త్వం బటన్ నొక్కడం వరకే పని చేస్తుందని, పథకాలన్నీ అసం పూర్తిగా నిలిచిపోయి ప్రజల నుంచి వ్యతిరేకత, అసంతృప్తి కనిపిస్తుంద న్నారు. సీఎం జగన్ చెప్పేది ఒకటి చేసేది మరొకటి, ఆయన ప్రవర్తన వల్ల ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని, మనమంతా ఆయ నను గెలిపించి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని, లేదంటే

# ఆలగనూరు కట్ట కుంగిపోయినా మరమ్మత్తులు చేయలేని అసమర్థ వైసీపీ నాయకులు

- జోలదరాశి రిజర్వాయర్‌ను తుంగలోకి తొక్కిన అసమర్థ కాటసాని
- బిజినేములలో మూసేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను గెలిచిన మూడు నెలల్లో ప్రారంభిస్తా
- ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో మన పొలాలను లాక్కుంటాడు జగన్‌రెడ్డి
- బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి

2లో



## ఆలగనూరు కట్ట కుంగిపోయినా మరమ్మత్తులు చేయలేని అసమర్థ వైసీపీ నాయకులు

**నంద్యాల, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కోవెలకుంట్ల మండలంలోని గుళ్ళదుర్తి, బిజినేముల గ్రామాలు, బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలో నిర వ్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బిసి జనారన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలగనూరు కట్ట కుంగిపోయినా మరమ్మత్తులు చేయలేని అసమర్థ వైసీపీ నాయకులు దీని వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జోలదరాశి రిజర్వాయర్‌ను నిర్మించకుండా తుంగలోకి తొక్కారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో మన పొలాలను లాక్కుంటారు. మన భూములను జగన్‌రెడ్డి తాకట్టుపెడతారన్నారు. బిజినేముల గ్రామంలో ఆ అసమర్థ వైసీపీ నాయకులు మూసివేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను గెలిచిన మూడు నెలల్లో ప్రారంబిస్తామన్నారు. నవరత్నాలతో నవమోసాలు చేశారు. కరెంటు చార్జీలు పెంచారు. ఆర్టీసి చార్జీలు పెంచారు. ప్రతిది పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుంది వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు మద్యపాన నిషేదం అని చెప్పి ఎన్నికలయ్యాక నాసిరకం మద్యం అమ్ముతు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం అడిందింది వైసీపీ ప్రభుత వ్వం గెలుగుదేశం ప్రభుత్వం గెలువగానే అర్హులైన పింఛనుదారులకు మొదటి నెల రూ.7 వేలు టిడిపి ప్రభుత్వం అందజేస్తుంది. రెండవ నెల నుంచి రూ.4 వేలు ఇంటివద్దనే అందజేస్తుందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం వస్తే ఎటువంటి నిబంధనలు లేకుండా మహిళా శక్తి పథకం ద్వారా ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి అడపడుచులకు అడబిడ్డకు నెలకు రూ.1500లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమచేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తామన్నారు. టిడిపి వచ్చాక నెలకు రూ.4 వేలు పెన్షన్ ఇంటివద్ద అందజేస్తుంది. ఏప్రిల్ నెల నుంచే నాలుగువేల పెన్షన్ ఇస్తుందన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా స్థానిక బస్సుల్లో మహిళలందరికి టిక్కెటు లేని ప్రయాణ సౌకర్యం టిడిపి ప్రభుత్వం వస్తే కల్పిస్తుందని స్పష్టం చేశారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..

**దేవనకొండ,మే 6,ప్రభాతవార్త :** మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,జనసేన పార్టీ ఆలూరు ఇంచార్జ తెర్నేకల్ వెంకప్ప,మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం కోటకొండ గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు చిట్యాటల రామాంజనేయులు,మల్లెపల్లి సుంకన్న,రంగడుల ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు పేదప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో సంక్షేమం తప్ప అభివృద్ధి లేదన్నారు. కర్నూలు పార్లమెంట్,ఆలూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థులు కురువ నాగరాజు,వీరభద్రగౌడ్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉచ్చీరప్ప,ఈదుల దేవరబండ సుభాన్,కప్పట్రాళ్ల మల్లికార్జున,టిడిపి సర్పంచ్‌లు భాస్కర్,మహేశ్వరరెడ్డి,ఎంపిటిసి తిమ్మప్ప,టిడిపి నాయకులు రాందాస్‌గౌడ్,వెంకటస్వామిగౌడ్,మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, పురుషోత్తంగౌడ్, రాజగోపాల్‌గౌడ్, జనసేన నాయకులు జగదీష్, వీరేష్,బడేసాబ్ పాల్గొన్నారు.

## నిబంధనలతో సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్న వైకాపా ప్రభుత్వం

**– అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డి – బీసీ ఇందిరారెడ్డి**

బనగానపల్లెరూరల్,మే6,ప్రభాతవార్త: అధికారంలోకి రాకముందు జగన్‌మోహన్‌రెడ్డి తమ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఒక ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలను నిబంధనల పేరుతో వారికి అందకుండా చేశారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆరోపించారు. ఈ వైకాపా ప్రభుత్వ హయాంలో రైతన్నలు, నిరుద్యోగ యువకులతోపాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు. సోమవారం బనగానపల్లె మండలంలోని రామతీర్థం, బీరవోలు, చెరువుపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి పర్యటించారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి ఆయా గ్రామాలకు చేరుకోగానే స్థానిక తేదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు ఆమెను గజమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డి ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ది చేకూరుతుందని ప్రజలకు వివరించారు. యువకులకు క్రికెట్ గ్రౌండ్లు, పొదుపు మహిళల కోసం ఐక్య సంఘం బిల్డింగ్‌లు, దోబిఘాట్లు ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, బీసీ కుటుంబ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బొమ్మలు రైతు ఆస్తుల.. పుస్తకాలపై ఉండవు..!

(మొదటి పేజీ తరువాయి ) :

రాష్ట్రం సర్వ నాశనమ వుతుందన్నారు. దౌర్జన్యకారులు, విద్వంసాలను ప్రోత్సహించే సీఎం జగన్‌ను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమ య్యిందని మాండ్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య మాట్లా డుతూ మిడుతూరు మండలానికి సాగనీ ఈరు ఎంతో అవసరమ న్నారు. ఈ సమస్యను టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబునాయుడు కూడా గుర్తించాడని, టీడీపీ అదికారం లోకి రాగానే ఎంత మెజార్టీ తెప్పిస్తే అంతకు మూడింల వేల ఎకరాలకు సాగుఈనరు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇలాంటి అవకాశం మనం వదులుకోకూడదని, ప్రతిఒక్కరూ అత్యధిక మెజార్టీ సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ బడ్జెట్‌తో మరమ్మతులు చేస్తే పూర్తయ్యే అలగనూరు రిజర్వాయర్ పనుల పట్ల సీఎం జగన్ నిర్లక్ష్యం వహించారని, ఆయన నిర్లక్ష్యం ఖరీదు నాలుగు ఐదు సంవత్సరాలూ మత్స్యకారులు జీవనోపాధి కోల్పోవడం, స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల్లో భూగర్భ జలాల పెరుగుదల, గంటలకు వనరులను కోల్పోవాల్సి వచ్చిందని, ఇది రైతులకు వెలకట్టలేని నష్టమన్నారు. టీడీపీ పార్టీ అధికారంలోకి రాగానే ఏబీఆర్ మరమ్మతుల పనులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, వంగాల శివరామిరెడ్డి, మాజీ టీడీపీ కన్వీనర్ రెడ్డివారి వెంకటేశ్వరరెడ్డి, మనివర్ధన్‌రెడ్డి, రమణారెడ్డి, సర్వోత్తమరెడ్డి, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మనోహర్‌రెడ్డి, ఇద్రూష్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి..

**హొళగుంద,మే 6,ప్రభాతవార్త :** దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు పెట్టుబడి మీద 50శాతం లాభంతో మద్దతు ధర,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా రూ.30లక్షలు,రాష్ట్రం ద్వారా 2.25లక్షల ఉద్యోగాలు,ఉపాధి హామీ కూలీకి కనీస వేతనం రూ.400లు ఇవ్వడం జరుగుతుందన్నారు. తనను ఎమెమ్మెల్యేగా గెలిపిస్తే ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వేదావతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తానని,పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారిస్తామన్నారు. ఓటరు మహాశయులందరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ,సిపిఐ,సిపిఎం కార్యకర్తలు మారెప్ప,వెంకటేష్,నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరుకున్న రత్నాపల్లి వైకాపా మద్దతుదారులు

**–జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..**

**–బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్ సమావేశమని చెప్పి కండువాలు వేశారని ఆరోపణలు...**

**వెల్దుర్తి,మే6,ప్రభాతవార్త :** మండలంలోని రత్నాపల్లి గ్రామానికి చెందిన వైకాపా మద్దతుదారులు ఆదివారం కంబాలపాడులో పత్తికొండ తెదేపా అభ్యర్థి కెఇ శ్యాంబాబు సమక్షంలో తెదేపాలో చేరారు.అయితే 24గంటలు తిరగక ముందే వారు మండల కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో సోమవారం వైకాపా యువనాయకులు కంగాటిరాంమోహన్‌రెడ్డి,మండల వైకాపా కనీ వ్వనర్ బొమ్మనరవిరెడ్డి,మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రత్నాపల్లి గ్రామ వైకాపా నాయకులు రమణారెడ్డి,భాస్కర్‌రెడ్డిల కృషితో సొంత గూటికి చేరుకున్నారు.తిరిగి సొంతగూటికి చేరుకున్న వారికి రాంమోహన్‌రెడ్డి వైకాపా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.సొంతగూటికి చేరుకున్న పులికంటి శ్రీరాములు,రామాంజనేయులు,రాజు,యల్లరాజు,మౌలాలి,రాజు,రంగన్న,అంజి తదితరులు మాట్లాడుతూ తమకు గౌండ యూనియన్ మీటింగ్‌కు అని పిలుచుకొని కంబాలపాడుకు వెళ్లారని అక్కడ తెదేపా పార్టీ కండువాలు వేశారన్నారు.తాము ఈ విషయాన్ని గుర్తించి తిరిగి వైకాపాలోకి వచ్చామని తాము వైకాపాలోనే కొనసాగుతామన్నారు.జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వైకాపా యువనాయకులు కంగాటిరాంమోహన్‌రెడ్డి అన్నారు.వెల్దుర్తి పట్టణంలోని పలు వార్డులో ల్లని ప్రజలను ఆయన మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ దేవరాజ్, నాయకులతో కలిసి అప్యాయంగా పలకరిస్తూ,నమస్కరించి వారితో మాట్లాడారు.అభివృద్ధి చేశాము అమ్మని ఆశీర్వదించాలని కోరారు.వైకాపాకు మద్దతు తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రత్నాపల్లి రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి,వెంకటనాయుడు, అనిల్‌రెడ్డి, జి.యస్.ఆరిఫ్ రాజు,దేవరాజ్, డేవిడ్,మల్లికార్జున,లింగమూర్తి,శ్రీనివాసులు,రవికుమాం,హాఫీజ్, ఫరీద్,రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రంలో వేసవి విజ్ఞాన శిభిరము



**పగిడ్యాల, మే 6,ప్రభాతవార్త :** పగిడ్యాల తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రంలో వేసవి విజ్ఞాన శిబిరము సోమవారం తెలుగు విజ్ఞాన సమాచార గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బామ్మ చెప్పిన బంగారు నీతికథలలో " కుందేలు తెలివి "అనే కథను గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ విద్యార్థుల చేత చదివించి అందులో ఉన్నభావం వివరించారు. విద్యార్థులు క్యారమ్స్, స్కిప్పింగ్ ,క్రికెట్ మొదలగు ఆటల్లో పాల్గొన్నారు. శారదా స్కూల్, జెడ్పీపాఠశాల విద్యార్థులు తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రానికి వచ్చిపుస్తకాలు చదివి విజ్ఞానం పెంపొందించుకోవాలనీ తెలుగు విజ్ఞాన సమాచారం కేంద్రం అధికారిణి కె.మద్దమ్మ తెలిపారు.

## టిడిపిని వీడి పలు కుటుంబాలు వైసిపిలోకి చేరిక

**తుగ్గలి,మే 6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపురం కొట్టాల,రాంపురం గ్రామాల్లోని పలు కుటుంబాలు టిడిపిని వీడి వైసిపి పార్టీలో చేరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం రాంపురం కొట్టాల గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కమల్ భాష ఆద్వర్యంలో సయ్యద్ పెద్ద మస్తాన్ వలి,చిన్న మస్తాన్, షఫీ,వన్నూరు సాహెబ్,రాజాసాహెబ్ కుటుంబాలు అలాగే రాంపురం గ్రామంలో ఆ గ్రామ వైసిపి నాయకులు గంగాధర్,గోవిందరాజులు,ఓబులేషు, రామాంజనేయులుల సమక్షంలో మాజీ ఎంపిటిసి ఈరన్న,గంపల ప్రసాద్,గంపల అశోక్,గంపల నాగేష్,గంపల సత్యనారాయణ,గంపల భీమన్నల కుటుంబాలు వైసిపి పార్టీలో చేరారు. పత్తికొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ కోడలు రమ్యరెడ్డి,వైసిపి నాయకుడు పగిడిరాయి జగన్నాథ్‌రెడ్డిలు వైసిపి పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పత్తికొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ గెలుపునకు కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జిట్టా నాగేష్,వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ హుస్సేన్,ఫీల్డ్ అసిస్టెంట్ బద్రి,రాంపురం కొట్టాల హుస్సేన్‌సాహెబ్,హుస్సేన్ పీరా,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుతోనే అన్ని వర్గాలకు న్యాయం

**వెల్దుర్తి,మే6,ప్రభాతవార్త :** చంద్రబాబునాయుడుతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కెఇ నిఖిలేష్‌గౌడ్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పలువార్డులలో ఆయన కెఇ హరీష్,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులతో కలిసి ప్రజలను పలకరించి వారితో మాట్లాడారు.చంద్రబాబు ప్రకటించిన సంక్షేమపథకాలతో మహిళలకు,యువత, విద్యార్థులకు,రైతులకు మేలు జరిగే విధంగా ఉన్నాయన్నారు.తెదేపాను బలపరచాలని వారు కోరారు.అదేవిధంగా కెఇ నిఖిలేష్‌గౌడ్ మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్‌తో కలిసి తెదేపాలో చేరిన ఆటోమోహన్ తన ఇంటికి పిలుచుకొని వెళ్లి పూలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,బొమ్మన రమాకాంత్‌రెడ్డి,తిరుమలేష్‌గౌడ్, బజారు,ఉస్మాన్, ముల్లబషీర్,సుధాకర్‌గౌడ్,హోటల్‌శ్రీను,రాఘవేంద్రగౌడ్,రాంబాబు,బాబురావు,జమ్మన్న,మల్లి,వెంకటరావ ఖుడు,సతీష్,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు న్యాయం

**కొలిమిగుండ్ల, మే 6, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్నివర్గాల మహిళలకు న్యాయం జరుగుతుందని బనగానపల్లె టిడిపి అభ్యర్థి బీసి జనార్థన్‌రెడ్డి కోడలు బీసీ క్షీరారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామంలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాలు అమ్మకు వందనం, అడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాతకు భరోసా తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్య క్రమంలో బీసి మౌర్యనాథ్‌రెడ్డి, బీసీ మాధవిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుల మూలే రామేశ్వర్‌రెడ్డి, కొలిమిగుండ్ల టిడిపి నాయకులు గూడూరు నాగేశ్వర్‌రెడ్డి, గూడూరు మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తుమ్మలపెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత ధనుంజయ




**ఆత్మకూరు మే6,ప్రభాతవార్త:** ఆత్మకూరు ప్రాంతంలో సిపిఎం పార్టీ ఉద్యమాన్ని నిరి ్మంచడంలో కీలక భూమిక పోషించిన వ్యక్తి కామ్రేడ్ డాక్టర్ ఏ.ధనుంజయ అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఏ.రణదీర్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ ధనుంజయ మిటింగ్ హాల్ నందు దనుంజయ 18వ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు రెండు రూపాయాలకే వైద్య సేవలు అందిస్తూ మరో వైపు సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాణంలో కీలక భూమిక పోషించారన్నారు. విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ లో ఉంటూ తర్వాత సిపిఎం రాజకీయాలోకి వచ్చారన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఉద్యమిస్తూ పట్టణంలో జన విజ్ఞాన వేదిక, పట్టణ అభివృద్ధి కమిటి, డివైఎఫ్ఐలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తూ సిపిఎం పార్టీ ఉద్యమాన్ని నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేంద్ర, నాగేశ్వరరావు, వీరన్న, రాజేష్, మాబాష, మియాస, సామెలు, రమణ, రాము, శ్రీను, అస్లాం, ఉసెనాలం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పల్లె గ్రామ పొలిమేరలో జోరుగా.. ఎర్ర మట్టి అక్రమ రవాణా..!





**కర్నూల్ మే 6,ప్రభాతవార్త :** కర్నూల్ మండలంలోని నూతన పల్లె గ్రామ పరిధి లోని సర్వే నంబర్ 180 లో ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ ల్యాండ్స్ కలిగి ఉన్నాయి. అయితే ఈ సర్వే 180 నంబర్ లోనే కేంద్ర ప్రభుత్వం.. ఫోర్ వే రహదారి నిర్మాణంలో ఉన్నది. ఈ రహదారి రోడ్డు నిర్మాణానికి, అవసరమయ్యే ఎర్ర మట్టి,( గ్రావెల్) ను నాలుగు లైన్ల రహదారి నిర్మిస్తున్న ప్రైవేటు సంస్థ వారు ప్రభుత్వ అసైన్డ్ భూమి పట్టా కలిగి ఉన్న రైతుల నుండి నామమాత్రపు ఒప్పందం చేసుకొని మట్టిని రహదారి నిర్మాణ సంస్థకు తరలిస్తున్నారు. అసైన్డ్ పట్టా లేకపోయినప్పటికీ కేవలం సంబంధించిన రైతు అనుభవంలో ఉండడమే ఆ భూమికి తక్కువ ఖరీదు కట్టి రహదారి నిర్మాణ సంస్థ వారు రైతుల నుండి భూమిని స్వాధీనం చేసుకుని భారీ ఎత్తున ఎర్ర మట్టిని రహదారి నిర్మాణానికి తరలిస్తున్నారు.అయితే ఈ గ్రావెల్ తవ్వకానికి రైతుకు ఎకరానికి లక్ష నుండి,మూడు లక్షల వరకు చెల్లిస్తున్నారు. భూములు ఉన్న రైతుల నుండి మట్టి తవ్వకం దారులు ల్యాండ్ లెవెలింగ్ పేరుతో కొన్ని ప్రదేశాల్లో ఈ తవ్వకాలు జరుపుతున్నారు. మైనింగ్ శాఖ వారు, రెవెన్యూ శాఖ వారు ఈ భూములను పరిశీలించి అనుమతులు ఇవ్వవలసి ఉంటుంది.అయితే ఇక్కడ ఏ భూములకు మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నారు?, ఏ భూములకు తీసుకోలేదు?, ఒకవేళ మైనింగ్ శాఖ అనుమతులు ఇచ్చి ఉన్న అసైన్డ్ భూమికి ఎంత మేర మట్టిని తరలించుకున్నారు?, అనుమతులు ఇచ్చిన దానికన్నా మట్టి ఎక్కువ తరలించుకుంటే ప్రభుత్వ ఆదాయానికి గండి పడినట్టే ?

అసైన్డ్ పట్టా లేనటువంటి భూములలో కూడా ఇష్టానుసారంగా ఎర్ర మట్టి కోసం తవ్వకాలు జరుపుతున్న కూడా రెవెన్యూ శాఖ వారు అక్కడ వారిని నియంత్రించ లేక పోవడానికి కారణం ఏమిటన్నది ఎవ్వరికి అంతు చిక్కని ప్రశ్నగా మిగిలిపోయింది. ఇదే అదనగా భావించి ఇక్కడ ఎన్నో ఏళ్ల నుండి ఎర్ర మట్టి అక్రమంగా తవ్వకం సాగించేవారు ప్రధానంగా గార్గేయపురం, దిగువపాడు, నూతన పల్లె,నందనపల్లె, పి.రుద్రవరం, గొందిపర్ల, బి.తాండ్రపాడు, పసుపల, గ్రామాల్లో విచ్చల విడిగా ఎర్ర మట్టి తవ్వకాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి వారు లక్షలు అర్జిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొడుతున్నారు దీనికి ఉదాహరణ గార్గేయపురం చెరువు ఎదురుగా సమీప ప్రాంతాల్లో, దిగువపాడు మిట్టమీద కొండ ను చూస్తే ఏమి జరుగుతుందో మనకు అర్థం అవుతుంది. అయితే పట్టపగలే ఎర్ర మట్టి ని అక్రమంగా రవాణా చేసేవారు కర్నూల్ నగరంలో ని వెంచర్లకు, చుట్టుపక్కల సమీప ప్రాంతాల్లో వెంచర్లకు చదను చేయడానికి ఒక టిప్పర్ ఎర్ర మట్టిని 4000, నుండి,6000 వరకు విక్రయిస్తున్న వారి పైన చర్యలు అంతంత మాత్రమే అన్నట్లు కనబడుతున్నాయి.

ముఖ్యంగా ఈ ఎర్ర మట్టి అక్రమ రవాణా చేసే వారు ప్రభుత్వ అసైన్డ్ భూములు, లేదా అసైన్మెంట్ లేకపోయినప్పటికీ ఎవరో ఒకరి ఆధీనంలో ఉన్న భూములను, సమీప కొండ ప్రాంతాల్లో ఉన్న భూములను గుర్తించి ఎర్ర మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. గార్గేయపురం చెరువు ఎదురుగా నుండి గార్గేయపురం దర్గా ఎదురుగా ఉన్న పొలాల్లో ప్రతిరోజు ఎర్రమట్టి అక్రమ రవాణా ఏదో కొంతలో కొంతైనా జరుగుతూనే ఉంటుంది.

**నూతన పల్లె గ్రామ విఆర్ఓ శిరీష వివరణ :**

నూతనపల్లె గ్రామ పొలిమేరలో 108 సర్వే నంబర్ లో జరుగుతున్న మట్టి తవ్వకాలను స్వయంగా వెళ్లి పరిశీలించి మట్టి తవ్వకాలు జరిపే వారిని మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్న తర్వాతనే మట్టి తవ్వకాలు జరపాలని లేదంటే ఉన్నతాధికారులను ఆదేశానుసారం తవ్వకాలను నిలిపి వేస్తున్నామని వారికి తెలియ పరిచయము. ప్రభాత వార్త విలేఖరికి వివరణ ఇచ్చారు.

# మహిమగల క్షేత్రం.. మహానంది క్షేత్రం..!



**నంద్యాల, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మహానంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, మహానంది మండలం లోని రెవెన్యూయేతర గ్రామం. ఇది మహానంది మండలానికి కేంద్రం.నల్లమల కొండలకు ఇది తూర్పున ఉంది. దాని చుట్టూ అడవులు ఉన్నాయి. మహానందికి 15 కిలోమీటర్ల పరిధిలో నవ నందులుగా పిలువబడే తొమ్మిది నంది పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. నవ నందులలో మహానంది ఒకటి. ఇక్కడ ఒక ముఖ్య పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మహానందీశ్వర స్వామి ఆలయం ఉంది.ఇది మహా శివుడు మహానంది రూపంలో వెలసిన పుణ్యక్షేత్రం. శివుని గొప్ప ఉత్సవంగా పేరొందిన మహా శివరాత్రిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, లేదా మార్చిలో ఘనంగా ఇక్కడ ఉత్సవం జరుగుతుంది.ఈ పురాతన ఆలయం సా.శ. 7 శతాబ్దం నాటిది. 10వ శతాబ్దపు పలకల శాసనాలు ప్రకారం ఈ దేవాలయం అనేక సార్లు మరమ్మత్తులు జరిగినట్లుగా, పునర్నిర్మించబడ నట్లు తెలుపుతున్నాయి.

**మహానందీశ్వరాలయం, మహానంది :**

ఇక్కడ గల స్వామి మహానందీశ్వరుడు, అమ్మవారు కామేశ్వరీ దేవి. ఇక్కడి మహానందీశ్వర దేవాలయం 7వ శతాబ్దినాటిది ఈ ఆలయ శిల్పశైలిని బట్టి ఇది బాదామి చాళుక్య చక్రవర్తి వినయాదిత్యుని పాలనాకాలం (680–696) నాటిదని అంచనా. ఇచ్చట గల శివలింగం ఎత్తుగా కాక కొంచెం తప్పటగ వుంటుంది. పుట్టలో గల స్వామివారికి ఆవు పాలు ఇస్తుండగా కోపించిన యజమాని ఆవుని కొట్టగా పుట్టలో గల స్వామివారిని ఆవు తొక్కుట వలన లింగం కొంచెం అణిగివుంటుందని కథనం. ఆవు గిట్ట గుర్తు లింగముపై వుంటుంది. ఇచ్చట శుద్ధ స్ఫటిక వర్ణంలో కనిపించే జలం జలజలా ప్రవహించే దృశ్యం మహానంది ప్రత్యేకత. ఈ పుష్కరిణిలు విశ్వబ్రాహ్మణ శిల్పుల పనితనాన్ని తెలియచేస్తుంది.

ప్రధాన ఆలయానికి ఆలయ ముఖ ద్వారం గోపురానికి మధ్యలో ఉన్న పుష్కరిణి లోనికి స్వచ్ఛమైన నీరు సర్వ వేళలా గోముఖ శిలనుండి ధారావాహకంగా వస్తుంటుంది. ప్రధాన ఆలయంలోని లింగం క్రింద భూమిలో ఐదు నీటి ఊటలు ఉన్నాయి. లింగం క్రింద నుండి నీరు ఊరుతూ వుంటుంది. ఆ నీరు పుష్కరిణిలోనే బయటకు కనిపిస్తుంది. అందులోనికి వచ్చిన నీరు గోపురం ముందున్న రెండు గుండాల ద్వారా బయటకు పారుతుంది. ఈ నీరు బయటకు ప్రవహించే మార్గాల అమరిక వలన పుష్కరిణిలో నీరు ఎల్లప్పుడు ఒకే స్థాయిలో (1.7 మీటర్లు) నిర్మలంగా, పరిశుభ్రంగా ఉంటుంది. ఈ నీరు ఎంత స్వచ్ఛంగా వుంటుందంటే నీటిపై కదలిక లేకుంటే నీరున్నట్టే తెలియదు. ఇక్కడి శివలింగం కింది నుంచి ఏడాది పొడవునా ఒకేస్థాయిలో స్వచ్ఛమైన ఔషధ గుణాలున్న నీటి ప్రవాహం కొనసాగుతుంటుంది. వేసవిలో చల్లగా.. శీతాకాలంలో వెచ్చగా, వానాకాలం లోనూ మలినాల్లేకుండా తేటగా.. సూది సైతం స్పష్టంగా కనబడేస్థాయి స్వచ్ఛతతో ఉండటం ఈ నీటి ప్రత్యేక లక్షణం! ఐదున్నర అడుగులు లోతున్నా క్రిందనున్న రూపాయి బిళ్ల చాల స్పష్టంగా కనబడుతుంది. ఆలయ ఆవరణంలో కొన్ని బావులున్నాయి. అన్నింటిలోను ఇలాంటి నీరే ఉంటుంది. ఈ నీటిని తీర్థంగా భక్తులు తీసుకెళతారు. ఈ మహానంది క్షేత్రంలో ఊరే నీరు సుమారు 3000 ఏకరాలకు సాగు నీరు అందజేస్తుంది.ఇచ్చట బ్రహ్మ, విష్ణు, రుద్ర గుండాలు (పుష్కరుణులు) ఉన్నాయి. మహాశివ రాత్రి పుణ్యదినాన లింగోద్భవసమయలో అభిషేకం, కళ్యాణోత్సవం, రథోత్సవాలు జరుగుతాయి. కోదండరామాలయం, కామేశ్వరీదేవి ఆలయం ఇతర దర్శనీయ స్థలాలు. మహానందికి 18 కిలోమీటర్ల పరిధిలో తొమ్మిది నంది ఆలయాలు ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి నవ నందులని పేరు.ఈ ఆలయంలో మరో ప్రత్యేకత ఉంది. అదేమంటే, గర్భాలయానికి ప్రక్కన ఒక శిలా మండపం ఉంది. అది నవీన కాలంలో చెక్కిన శిల్పాలు. అర్చకుడు ప్రతిదినం ఉదయం తొలి జాముకు వచ్చి ఆలయగర్భగుడి తెరిచేవారు. గోసాయిలు, బైరాగులు రెండు మూడు రోజులు ఆ స్థలంలోనే ఉండి పునశ్చరణ చేసేవారు. మొత్తానికి 1830ల నాటికి ఇది పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధమైనా సౌకర్యాలకు తీవ్రమైన ఇబ్బంది ఉండేది. నంద్యాల నుండి మహానందికి బస్సు సౌకర్యం ఉంది. గిద్దలూరు–నంద్యాల మార్గంలో ఉన్న గాజులపల్లె, ఇక్కడికి సమీప రైల్వే స్టేషను.

## పార్థసారథిని గెలిపిస్తే మా తమ్ముడుని గెలిపించినట్లే

:- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**ఆదోని,మే 6,ప్రభాతవార్త :** ఆదోని ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారథిని గెలిపిస్తే నా తమ్ముడుని గెలిపించినట్లేనని మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీనివాస్ భవన్ సర్కిల్ నందు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు పరిచయం లేక ముందే తిరుపతిలో జరిగిన బహిరంగ సభ అనంతరం నన్ను విందుకు పిలిచి దళితులకు రూ.1లక్ష విరాళం ఇచ్చారని ఆయన కూడా ఒక దళిత కుటుంబం నుంచి డాక్టర్‌గా ఎదిగారని గుర్తుచేశారు. ఆయనను గెలిపిస్తే ఆదోని అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. పార్థసారథి ఎమ్మెల్యేగా గెలిస్తే ఎమ్మార్పీఎస్ ప్రతి కుటుంబంలోని ప్రతిఒక్క వ్యక్తి గెలిసినట్లేనని అన్నారు. అందుకోసమే ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులు సహకరించి కేవలం కమలం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ పార్థసారథిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారథి,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యావంతులని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంచుకోండి



**హొళగుంద,మే 6,ప్రభాతవార్త :** విద్యావంతులని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంచుకోండని జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రొఫెసర్ షేక్షావలి అన్నారు. సోమవారం హొళగుందలోని వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరడోన రిజర్వాయర్,వేదావతి ప్రాజెక్టును నిర్మించి ప్రతి మండలానికి,గ్రామానికి తాగు,సాగునీరు అందిస్తామన్నారు. జింకల సమస్య నుండి రైతులకు శాశ్వత పరిష్కారం,నకిలీ విత్తనాల అమ్మకాల నిర్మూలన,గూళ్యంలో జనరల్ హాస్పిటల్ నిర్మాణం, హొళగుందకు ఆదోని నుండి డబుల్ రోడ్డు నిర్మాణం,ప్రతి గుడి,మసీదు,చర్చిలకు ఉచిత కరెంటు ఇవ్వబడునని తెలిపారు. కావున ఓటర్లు జై భారత్ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన తనకు టార్చ్‌లైట్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## హోం ఓటింగ్ 59 పోలింగ్



**ఆదోని,మే 6,ప్రభాతవార్త :** ఆదోని నియోజక వర్గంలో 59మంది హోమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకున్నారని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. సోమ వారం ఆదోని నియోజకవర్గంలో 66మంది హోమ్ ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకోగా అందులో 59మంది ఓటర్లు హోమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకోగా,మిగతా దరఖాస్తు చేసుకున్న వారు ఐదుగురు మరణించగా ఇద్దరివి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. హోం ఓటింగ్ కొరకు ఆదోని నియోజక వర్గంలో ఏడు బృందాలు ఏర్పాటు చేసి హోం ఓటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.

## పోస్టల్ ఓట్లను వినియోగించుకున్న ఉద్యోగస్తులు



**నందికొట్కూరు,మే 6,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల సంధర్భంగా ఉద్యోగస్తుల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవ్చునని, మొత్తం 9 పోలింగ్ బూతులు ఏర్పాట్లు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.దాసు తెలిపారు. ఉదయం కొంత గంధరగోళంగ ప్రారంభమైన అనంతరం సజావుగా సాగింది,. అయితే కొంత మంది ఉద్యోగస్తులు నందికొట్కూరులో దరఖాస్తు చేసిన మరో ప్రాంతంలో ఓటు ఉన్నట్లుగా తెలుపడంతో వారు అయోమయానికి గురిఅయ్యారు. మొత్తం 2360 పోస్టల్ బ్యాలెట్లు, అలాగే 181 హోంఓటింగ్ 85 ఏళ్ళు దాటిన వారి ఓట్లు ఉన్నాయని ఆర్.ఓ. తెలిపారు. ఎన్నడు లేని విధంగా ఈ సారి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు పార్టీల ఏజెంట్లు కూర్చోనా న్నరు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు.

## 30శాతం పోలైన పోస్టల్ బ్యాలెట్



**పత్తికొండ,మే 6,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గంలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ మొదటిరోజు సోమవారం 30శాతం పోలైనట్లు ఎన్నికల అధికారి రామలక్ష్మి తెలిపారు. ఇంకా నేడు,రేపు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగనున్నట్లు ఆమె తెలియజేశారు. నియోజకవర్గంలో మొత్తం 1400ఓట్లు ఉన్నాయని మొదటిరోజు మాత్రం 480ఓట్లు పోలయ్యాయని ఆమె పేర్కొన్నారు.

**బూత్ ఏజెంట్లకు అవమానం :-** పోస్టల్ బ్యాలెట్‌లో బూత్ ఏజెంట్లను బయట కూర్చోబెట్టి ఎన్నికల అధికారి రామలక్ష్మి ఆయా పార్టీలకు సంబంధించిన ఏజెంట్లను అవమానపరిచారని పలువురు ఆరోపించారు. ఏ అధికారి ఏ ఓటు ఎక్కడ వేస్తున్నారో,ప్రలోబాలకు ఎక్కడ ఎక్కడ గురిచేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏజెంట్లు ఉన్నా కూడా వృధాగా ఒకే దగ్గర కూర్చోబెట్టారని మండిపడ్డారు. ఏ గదిలో ఏ అధికారి వెళుతున్నాడో ఏజెంట్లకు అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయుల లిస్ట్‌లో ఉన్న పేర్లకు ఓట్లు వేయించకుండ వారిని ఇబ్బందులకు గురి చేసి ప్రలోబపెడుతున్నట్లు తెలుస్తోందన్నారు. నేడు,రేపు ఇలాంటివి పునరావృతం కాకుండ చూడాలని ఆయా పార్టీల ఏజెంట్లు కోరారు. పార్టీలకు సంబంధించిన ఏజెంట్లను బయట కూర్చోబెట్టకుండ గదులలో కూర్చోబెట్టాలన్నారు.

## బాబు వస్తేనే మనకు బంగారు భవిష్యత్తు



**మద్దికెర,మే 6,ప్రభాతవార్త :** బాబు వస్తేనే మనకు బంగారు భవిష్యత్తు అని తెదేపా మండల ఇంచార్జ దివాకర్‌గౌడ్,భీమరాజ్‌లు అన్నారు. సోమవారం మద్దికెర గ్రామ సమీపాన వెలసిన బుగ్గ సంగమేశ్వర దేవాలయం నందు తెదేపా మండల ఇంచార్జ దివాకర్ గౌడ్,భీమరాజ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అలాగే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు పునాదులు వేసింది తెదేపా ప్రభుత్వం అని నేడు ఆ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి చంద్రబాబు కంకణం కట్టుకుని ప్రజల కోసం పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున,ఆటో సుధా పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం..

:- మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా గ్రామాలకు నీళ్ల అందించలేదు

:- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ గోవర్థన్‌రెడ్డి



**పెద్దకడుబూరు,మే 6,ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని,ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించినా కనీసం నియోజకవర్గంలో ఉన్న గ్రామాలకు మంచినీళ్లు అందించలేదని కాంగ్రెస్ పార్టీ మంత్రాలయం ఇంచార్జ గోవర్థన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం,రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారంలోకి అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వైసిపి,టిడిపి రెండు పార్టీలు నరేంద్ర మోడీకి తొత్తులుగా మారాయని ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకుని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పేదలకు వరంలాంటిదని తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైఎస్ షర్మిల నాయకత్వంలో పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడు,జగన్‌మోహన్‌రెడ్డి చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్, మంత్రాలయం మండల అధ్యక్షులు కాంత్‌రెడ్డి,యువ నాయకులు నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్లమెంట్ అభ్యర్థితో ఆర్.వి.ఎల్

**మద్దికెర,మే 6,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరకు చెందిన రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు సోమవారం వైసిపి పార్లమెంట్ అభ్యర్థి బివై రామయ్యను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటివరకు ప్రవేశపెట్టిన పథకాలు మరియు కొత్త పథకాలు తీసుకువచ్చి ప్రజా సంక్షేమాన్ని పలువురు మెచ్చేలా జగనన్న చేశారన్నారు. కర్నూలు జిల్లాను మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బివై రామయ్య తెలిపారన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మల్లేష్

**పెద్దకడుబూరు,మే 6,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పెద్దకడుబూరు మండల అధ్యక్షులుగా కల్లుకుంట గ్రామానికి చెందిన మల్లేష్ ఎన్నికయ్యాడు. ఇందుకు సంబంధించిన ఎన్నిక పత్రాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ మంత్రాలయం ఇంచార్జ రెడ్డి గోవర్థన్‌రెడ్డి నూతన అధ్యక్షుడు మల్లేష్‌కు అందచేశారు. ఈ సందర్భంగా మల్లేష్ విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై ఎంతో నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇచ్చిందని అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువత కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని వారు తమ పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామన్నారు. తమ పార్టీ నుండి కొంతమంది పదవులు అనుభవించి వైసిపి పార్టీలోకి పోతున్నారని వారి వల్ల కాంగ్రెస్ పార్టీకి వచ్చిన నష్టమేమీ లేదన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవులందరు టిడిపికి అండగా నిలుస్తాం..

- వీరశైవ సాధికార కంటి రాష్ట్ర కన్వీనర్ శివరాజ్




**తుగ్గలి,మే 6,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న వీరశైవులందరు టిడిపికి అండగా నిలుస్తామని వీరశైవ సాధికార కంటి రాష్ట్ర కన్వీనర్ శివరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో వీరశైవ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాదన కౌశిక్ కుమార్ ఆద్వర్యంలో వీరశైవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వీరశైవ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ శివరాజ్,శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,వీరశైవ సాధికార రాష్ట్ర సభ్యులు పరిపూర్ణ గౌడ్,మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు బిసిలకు కేటాయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఆలూరు నియోజకవర్గంలో వీరశైవకులస్తుడైన వీరభద్రగౌడ్‌కు టిడిపి టికెట్ ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. వీరశైవులందరు ఏకమై వచ్చే ఎన్నికల్లో వీరభద్రగౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. జిల్లాలో వీరశైవులు లేరని రాష్ట్ర ముఖ్యమంత్రి అనటం చాలా దారుణమన్నారు. దీంతో జిల్లాలోనే వీరశైవులు సుమారు రూ.1లక్ష6వేలకు పైగా ఉన్నారన్నారు. దీంతో వీరశైవులందరు ఒక్కటై టిడిపి పార్టీ అధికారంలోకి తీసుకొస్తామన్నారు. అలాగే వీరశైవుల డిమాండ్లను నారా చంద్రబాబునాయుడు అంగీకరించారని వారన్నారు. అనంతరం వీరశైవ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు బాదడ కౌశిక్ కుమార్,రాష్ట్ర కన్వీనర్ శివరాజును పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ వెంకటస్వామి,సురేష్ చౌదరి,టిడిపి యువ నాయకులు మిద్దె వెంకటేష్,గణేష్, మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్,బర్మా వీరేష్,బాలన్న,రవితో పాటు పలువురు పాల్గొన్నారు.

## 8న పగిడ్యాల మండల సర్వసభ్యసమావేశం

**పగిడ్యాల, మే 6,ప్రభాతవార్త :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఈనెల 8వతేదీన మండల సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి కవిరాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్యసమావేశానికి మండల స్థాయి అధికారులు అభివృద్ధి నివేదికలు మండల కార్యాలయంలో అందజేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోఉన్నందున అందుకు లోబడి వ్యవహరించవలసి వుంటుందన్నారు. సర్వసభ్యసమావేశానికి ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు హాజరుకావలనీ మండల అభివృద్ధి అధికారి కవిరాజు కోరారు.



# సంగమేశ్వర దేవాలయం ప్రసిద్ధ శైవాలయం



సంగమేశ్వర దేవాలయం, కర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ శైవాలయం. ఇది కృష్ణ, భవనాసి నదుల సంగమం వద్ద ముచ్చుమర్రి సమీపంలో, శ్రీశైలం జలాశయం ముందరి ఒడ్డున ఉంది. జిల్లాలోని ఆత్మకూరు పట్టణానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నదిలో సంగమేశ్వర ఆలయం ఉంది. ఇది ఏడునదులు కలిసే ప్రదేశం. ఏడాదిలో 8 నెలలపాటు నీటిలో ఉండి కేవలం 4 నెలలు భక్తులకు దర్శనభాగ్యం కలిగించే ఆలయం. వేల సంవత్సరాల చరిత్ర ఉన్న పవిత్రస్థలం. ఎందరో మునుల తపస్సుకు ఆశ్రయమిచ్చిన ప్రాంతం.



**కర్నూలు, మే 6,ప్రభాతవార్త :**

**చరిత్రజి :** సామాన్య శకం ఆరు నుండి తొమ్మిదవ శతాబ్దం మధ్య కాలంలో బాదామి చాళుక్యులు తుంగభద్ర నది ఒడ్డున అలంపురం ఆలయ సముదాయాన్ని నిర్మించారు. ప్రస్తుతం బాదామి, కర్ణాటకలోని చాగల్ కోట జిల్లాలో ఉంది. నిర్మాణాలకవసరమైన రాళ్ళను ఎడ్ల బండ్లపై తరలించే వారు. ఆ బళ్ళు నదిలో ప్రయాణిస్తున్నందున వాటికి వేసిన కందెన నీటిలో కరిగి పోయేది. మళ్ళీ కొత్తగా వేయాల్సి వచ్చేది. ఆ చక్రాలకు వేసే కందెన తయారి కొక గ్రామం వెలసింది. అదే కందెన వోలు. కాలానుగుణంగా దాని పేరు కర్నూలుగా మారింది.

**కూడలి సంగమేశ్వరాలయం :** దక్షిణాపథంలో శాతవాహనుల తర్వాత వర్ధిల్లిన మొదటిరాజ్యం బాదామి చాళుక్యులది. ఈ వంశంనుండే అనేక చాళుక్య రాజ్యాలు ఏర్పడ్డాయి. కర్ణాటకలో కళ్యాణి, ఆంధ్రప్రదేశ్ లో వేంగి, వేములవాడ, ఎలమంచిలి, ముదిగొండ మొదలగునవి. బాదామి చాళుక్యుల కాలం నాటికి బౌద్ధ, జైన మతాలు విస్తారంగా వ్యాప్తిలో ఉన్నాయి. వీరు మాత్రం వైదిక మతాన్ని అవలంబించారు. వీరి తొలి రాజ ధాని ఐహోల్ లోను, తరువాతి కాలం నాటి రాజధాని బాదామిలో ఎన్నో ఆలయాలు, గుహాలయాలను నిర్మించారు. వీటిలో కొన్నిబౌద్ధ, జైన ధర్మాలకు సంబంధించినవి ఉన్నాయి. వీరు కృష్ణానది ఉపనది మలప్రభా నది ఉత్తర వాహినిగా ఉన్న పట్టాడకల్ లో పట్టాభిషేకాలు జరుపుకునే వారు. అక్కడ పాపనాథ గులగనాథ, సంగమేశ్వర మొదలైన ఆలయాలను నిర్మించారు. వీరికి పల్లవులతో నిరంతర యుద్ధాలు జరిగేవి. విజయానికి గుర్తుగా వారి రాజధాని కంచి లోని కైలాశనాథ అలయాన్ని పోలిన ఆలయాన్ని చాళుక్య రాజులు పట్టాడకల్లో నిర్మించారు. వీరి రాజ్యంలో మలప్రభ కృష్ణతో సంగమించే 'కూడలి' లో సంగమేశ్వరాలయం నిర్మించారు. ఇక్కడే కొన్ని శతాబ్దాల తర్వాత తొలి కన్నడ కవి, సంస్కర్త, వీరశైవ మత స్థాపకుడు, బసవన్న సమాధి అయ్యాడు. రాజ్య విస్తరణలో భాగంగా చాళుక్యులు మొలక సీమ లేక ఏరువసీమ లేక రెండేరులనడిమి సీమగా పిలవబడే ప్రస్తుత ?మహబూబ్?నగర్ జిల్లా - కర్నూలు జిల్లా ల్లోని భూభాగాన్ని తమ ఏలుబడి కిందకు తెచ్చుకున్నారు. ఈ సీమలో తుంగభద్ర నది కృష్ణా నదితో కలిసే లో తాము పట్టాడకల్ లో నిర్మించిన ఆలయాలను నమూనాగా తీసుకుని, శిలాలయాలకు మరింత కొత్త సొబగులను రంగరించి నిర్మించారు. పదడుగుల ఎత్తైన వేదిక పై చుట్టూ ఏనుగు తలలతో ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయానికి ఇది ప్రేరణా? అన్నట్లు నిర్మించారు. వేదికపైన ఆలయ ద్వారం పక్కగా శంఖనిధి, పద్మనిధి, విగ్రహాలు, గంగ, యమున, అర్ధనారీశ్వర, హరిహర, గజలక్ష్మి, అష్ట దిక్పాలకుల విగ్రహాలే కాక, ఎన్నో లతలను, హంసలను చెక్కారు. మొసలి పట్టుకున్న ఓ మనిషి ముఖంలో మూడు వైపుల నుంచి చూస్తే మూడు వివిధ అవస్థలైన బాల్య, యౌవన, వృద్ధాప్య దశలు కనిపించేలా చెక్కిన శిలం అశ్చర్యాన్ని గొల్పుతుంది. కూడలి సంగమేశ్వరాలయ నిర్మాణానంతరం చాళుక్యులు ఇక్కడ మరిన్ని ఆలయాలను నిర్మించాలనుకున్నారు. కానీ వరద సమయాల్లో ఆలయంలోనికి ఒండ్రు మట్టి చేరుతున్నందున మరో ప్రాంతంలో ఆలయాలు నిర్మించాలని అన్వేషించగా, అలంపురం అనువుగా కనిపించింది. తుంగభద్రానది ఉత్తర వాహిని కావడం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగుళాంబ క్షేత్రం వుండటం వల్ల, జమదగ్ని ఆశ్రమం వుండటం వల్ల ఇక్కడ నవ బ్రహ్మాలయాల సముదాయాన్ని నిర్మించారు. అవి పట్టాడకల్ లోని గలగనాథ, పాపనాథ, ఆలయాలను పోలి వుంటాయి. కాలక్రమాన చాళుక్యుల ప్రాభవం తగ్గ సాగింది. రాష్ట్రకూటుల ప్రాభవం పెరిగింది. వీరు పల్లవులతో సంబంధ బాంధవ్యాలు నెరపి చాళుక్యులను జయించారు. ఆ విజయానికి గుర్తుగా ఎల్లోరాలో కొండను తొలిచి కైలాశనాథాలయాన్ని నిర్మించారు. ఇక మొలక సీమ వైపు చూస్తే 'నివృత్తి సంగమం' కనిపిస్తుంది. అహోబిలం కొండల్లో పుట్టిన సెలయేరు భవనాశిని నదిగా రూపాంతరం చెంది కృష్ణలో కలిసే స్థలమది. ఈ నది కృష్ణలో కలిసే ఏడవ నది అయినందున దీనిని సప్తమ నదీ సంగమమని సప్తనది సంగమేశ్వరమనీ వ్యవహరిస్తారు. ప్రజల పాప ప్రక్షాళన చేసిన గంగాదేవికి జనుల పాప ప్రక్షాళన చేసిన గంగా దేవికి కాకి రూపం రాగా, ఈ సంగమంలో స్నానం చేసి హంసగా మారిందని, ఆమె పాపాలు నివృత్తి అయినందున దీనికి నివృత్తి సంగమేశ్వరం అని పేరొచ్చిందని ఒక కథనం. ఆరణ్య వాస సమయంలో ఇక్కడ ధర్మరాజు లింగ ప్రతిష్ఠ చేయాలని సంకల్పించి లింగాల కోసం భీముణ్ణి కాశీకి పంపగా, సమయానికి తిరిగి రానందున వేప మొద్దును శివలింగంగా ప్రతిష్ఠించాడని ఒక కథ ప్రచారంలో ఉంది. కోస్తా తీర ప్రాంతంలో పంచారామాలుండగా ఇక్కడ మల్లేశ్వరం, అమరేశ్వరం, సిద్దేశ్వరం, కపిలేశ్వరం, సంగమేశ్వరం పేర్లతో పంచేశ్వరాలు ఏర్పడ్డాయని, ఇవన్నీ భీముడు తెచ్చిన లింగాలపై వెలిశాయని మరొక కథనం.

**రూపాల సంగమేశ్వరం :** నివృత్తి సంగమేశ్వరంలో రాష్ట్రకూటులు నిర్మించిన ఆలయాలకు రూపాల సంగమేశ్వరమని పేరు. వారు తమ నిర్మాణాల్లో చాళుక్యుల మౌలికాంశాలను, తమ బాంధవ్యాల వల్ల పల్లవుల అలంకారాన్ని జోడించారు. సంగమేశ్వరాలయం, దాని పక్కన భుజంగేశ్వరాలయాలు మహాబలిపురంలో రాతి రథాలను పోలివుండేవి. ఆలయుం వెలుపల నటరాజ మూర్తులు, పైకప్పులో ఆనంద తాండవం చేస్తున్న శివుని శిల్పాలున్నాయి. అంతేకాక ఒకే రాతిపై గంగ, యమున, పార్వతుల మూర్తులను మలిచారు. తర్వాతి కాలంలోని కళ్యాణి చాళుక్యులు అలంపురం సమీపంలో పాప నాశని ఆలయాల పేరుతో ఆలయ సముదాయాన్ని నిర్మించారు.శ్రీశైల జలాశయం నిర్మించాక ఈ సంగమేశ్వర దేవాలయం, అలంపురం ఆలయలన్నీ ముంపుకు గురయ్యే ప్రమాదం ఏర్పడే పరిస్థితి రాగా, పురాతత్వ శాఖవారు సంగమేశ్వరాలయాలను విడదీసి వేర్వేరు ప్రాంతాలలో పునర్నిర్మించారు. కూడలి సంగమేశ్వరాలయాన్ని, పాపనాశన ఆలయాలను అలంపురం వెళ్లే దారిలో పున: ప్రతిష్ఠించారు. అలంపురం నవ బ్రహ్మాలయాలకు అడ్డుగా ఓ పెద్ద గోడను నిర్మించారు. రూపాల సంగమేశ్వరాలయాన్ని కర్నూలు సమీపం లోని జగన్నాథ గట్టుపై ప్రతిష్ఠించారు. ఈ జోడు రథాల్లాంటి ఆలయాల్లో మరొకటైన భుజంగేశ్వరాలయాన్ని నందికొట్కూరు సమీపంలోని జూపాడు బంగ్లా వద్ద ప్రతిష్ఠించారు. త్రివేణి సంగమ శిల్పం మాత్రం హైదరాబాద్ లోని పురాతత్వశాఖవారి ప్రదర్శన శాలలో ఉంది. ఇది పబ్లిక్ గార్డెన్స్ లో ఉంది.

**నివృత్తి సంగమేశ్వర దేవాలయం :** నివృత్తి సంగమేశ్వరాలయం మాత్రం అక్కడే నీటిలో మునిగి ఉంటుంది. ప్రతి ఏటా వేసవిలో అనగా మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో శ్రీశైలం జలాశయం లోని నీటి మట్టం తగ్గినప్పుడు ఆలయం బయట పడుతుంది. అలా బయట పడే నాలుగు నెలల్లో భక్తులు ఆలయానికి వెళ్లి పూజలు చేస్తుంటారు. ఈ ఆలయాలన్నీ దర్శంచుకునెందుకు కర్నూలు కేంద్రంగా రవాణా సదుపాయాలు అందుబాటులో ఉన్నయి.

**స్థలపురాణం :** పూర్వం ఈ ప్రాంతంలో దక్షయజ్ఞం జరిగిందని, ఆ సమయంలో దక్షుడు సతీదేవిని అవమానించడంతో ఆమె యజ్ఞ వాటికలో పడి మరణించిందని స్థల పురాణం చెబుతోంది. సతీదేవి శరీర నివృత్తి జరిగిన ప్రాంతం కాబట్టి నివృత్తి సంగమేశ్వరాలయంగా ప్రసిద్ధి కెక్కింది. పాండవుల వనవాసం సమయంలో ధర్మరాజు ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించాడు. ఆయన ఆదేశంతో శివలింగం తీసుకురావడానికి కాశీకి వెళ్లిన భీముడు ప్రతిష్ఠ సమయానికి రాలేదు. రుషుల సూచన మేరకు వేపమొద్దుని శివలింగంగా మలిచి ప్రతిష్ఠించి పూజలు చేశాడు ధర్మరాజు. దీంతో, ఆగ్రహం చెందిన భీముడు తాను తెచ్చిన శివలింగాన్ని నదిలో విసిరేశాడు. భీముడిని శాంతింప జేయడానికి అతను తెచ్చిన శివలింగాన్ని నదీ తీరంలోనే ప్రతిష్ఠించి, భీమలింగంగా దానికి పేరు పెట్టాడు. భక్తులు భీమేశ్వరున్ని దర్శించుకున్న తర్వాతే సంగమేశ్వరున్ని దర్శించుకోవాలని సూచించినట్లు స్థల పురాణం చెప్తోంది.

## ఐఐఐటి (ట్రిబుల్ ఐటి) నోటిఫికేషన్ విడుదల

**- ఈనెల 8 నుంచి ధరఖాస్తులు స్వీకరణ**

**- నాలుగు క్యాంపస్‌ల్లో 4,400 సీట్లు,**




**నంద్యాల విద్య, మే 6, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జియుకేటి) నిర్వహిస్తున్న 4 ఐఐఐటి క్యాంపస్‌ల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తు యూనివర్శిటి కన్వీనర్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఈనెల 8వ తేది నుంచి ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ బి టెక్ కోర్సు 6 సంవత్సరాల కోర్సుకు ధరఖాస్తులు స్వీకరిస్తారు. శ్రీకాకుళం, న్యూజివీడు, ఒంగోలు, ఇడుపులపాయలో 2024-25 విద్యాసంవత్సరానికి అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని అదేశించారు. పదవతరగతి పాస్‌అయిన విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుంది. ఈనాలుగు క్యాంపస్‌ల్లో 4,400 సీట్లు భర్తీ చేయనున్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు 85 శాతం, మిగిలిన 15 శాతంకు రాష్ట్రంతో పాటు తెలంగాణ విద్యార్థులు పోటీకి అర్హులన్నారు. ఈ ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బి టెక్ కోర్సుకు మార్చిలో 10వ తరగతిలో మంచి మార్కులతో పాసైన నిరుపేద ప్రభుత్వ జిల్లా పరిషత్, ప్రభుత్వ గురుకులాలు, ఎయిడెడ్, కెజిబివి, మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు అర్హులు ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ఏడాది కూడ ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మొదటి, రెండు, మూడో లిస్టులో అర్హులైన విద్యార్థులను పాఠశాలల్లో చేర్చుకున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఊపందుకున్న కాంగ్రెస్సులోకి వలసలు



**నందికొట్కూరు, మే 6, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కాంగ్రెస్సు పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. సోమవారం జూపాడుబంగ్లా మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామానికి చెందిన తలారి శివబాలకృష్ణ ఆధ్వర్యంలో దాదాపు 20 కుటుంబాలు, పట్టణంలోని 5,6, వార్డులలో సోమవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సమక్షంలో కాంగ్రెస్సులో చేరారు. వారందరికి ఎమ్మెల్యే కండులు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షరీఫ్, కౌన్సిలర్ ధర్మారెడ్డి, జననార్ధన్, శేఖర్ కామిశెట్టి, తలారి నాగరాజ్, బలరాంసింగ్ తదితరుల పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థి విరుపాక్షిని గెలిపిస్తేనే ఆలూరు అభివృద్ధి..

**:- వైసిపి యూత్ లీడర్ నరసన్న**



**ఆలూరు, మే 6, ప్రభాతవార్త :** వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షిని గెలిపిస్తేనే ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వైసిపి యూత్ లీడర్ నరసన్న, అంగడి రామలింగ, ధనుంజయ్‌లు కోరారు. సోమవారం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో విరుపాక్షి గెలవాలని కోరుతూ రోగులకు పండ్లు, బ్రెడ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, ఎంపి అభ్యర్థిగా బివై రామయ్యలకు ప్రతిఒక్కరు ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైకాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాలొన్నారు.

## వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు

**:- ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా**

**:- సమస్యల పరిష్కారానికి కృషి**




**దేవనకొండ, మే 6, ప్రభాతవార్త :** మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఆలూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, వైసిపి నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కె వెంకటాపురం, బుర్రకుంట, కరివేముల, కప్పట్రాళ్ల గ్రామాల్లో ప్రధాన రహదారుల గుండా వైసిపి నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేసి ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ ఆదరించి గెలిపిస్తే ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తానని పేర్కొన్నారు. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు పచ్చచొక్కాలకే పరిమితమవుతాయన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇంటి వద్దకే పాలన అందించడం జరిగిందని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా కాలువల ద్వారా గుండ్లకొండ, బంటుపల్లి, కె వెంకటాపురం, బుర్రకుంట గ్రామాలకు తాగు, సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆయా గ్రామాల ప్రజలకు భరోసా కల్పించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్‌పిటిసి కిట్టు, మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, వైసిపి మండల నాయకులు దివాకర్ నాయుడు, మద్దిలేటి నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నిజాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రాజారెడ్డి, లుముంబా, నాయకులు టోపి యూసుఫ్, కొత్తపేట బాబు, మద్దిలేటి, కబీర్, ఆనంద్, రామాంజనేయులు, చంద్రన్న, శంకరయ్య, ఎల్‌కె శ్రీను పాల్గొన్నారు.

# నకిలీ యోనో యాప్ ద్వారా రూ.5 లక్షలు కొట్టిసిన సైబర్ క్రైం నేరస్థులు

**- నంద్యాల ఎస్‌బిఐ**

**మెయిన్ బ్రాంచి నుంచి మాయం**

**నంద్యాల విద్య, మే 6, ప్రభాతవార్త:** నంద్యాల ఏ టు జడ్ సర్వీసుకు చెందిన వెంకటేష్ బాబుకు సంబంధించిన నంద్యాల మెయిన్ బ్రాంచిలోని ఒడి ఖాతా నుండి సుమారు రూ.5 లక్షలు ఆతనికి తెలియకుండానే డ్రా చేయబడింది. తనకు వచ్చిన మెసేజ్‌లను చూసి వెంటనే స్పందించిన బాబు సైబర్ క్రైంకు కంప్లయింట్ ఇచ్చారు. పూర్తి వివరాల్లోకి వెళ్లితే తన గ్రూప్‌లోకి ఎస్‌బిఐ యోనో యాప్ సైబర్ నేరస్థులు పంపించారు. తన మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల సైబర్ నేరస్థులు ఆతనికి తెలియకుండానే మూడు సార్లు రూ.25 వేల ప్రకారం రూ.75 వేలు, మరోసారి రూ.4 లక్షలు ఆతని ఖాతా నుంచి సైబర్ క్రైం నేరస్థులు స్వాహా చేశారు. ఆతని ఖాతాలో రూ.7,70,820లు ఉన్నాయి. ఆతనికి మేసేజ్‌లు వచ్చిన వెంటనే కంప్లయింట్ ఇవ్వడంతో ఆ మిగిలిన మొత్తం అలాగే ఉండి పోయింది. సైబర్ క్రైం, స్టేట్‌బ్యాంకుకు సంబంధించిన అధికారులకు కంప్లయిట్ ఇచ్చారు. ఈవిషయంపై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. డబ్బు మాయం అయిన విషయంపై స్టేట్ బ్యాంకు ఇంచార్జ్ మేనేజరు రాజేష్‌ను ప్రభాతవార్త వివరణ అడగ్గా సంఘటన జరిగిన మాట వాస్తవమే అని సైబర్ నేరస్థులు వివిధ రకాలుగా మోసం చేస్తున్నారని ఎన్నోసార్లు ప్రజలకు అవగాహన కల్పించామని అయినా ఈ వెంకటేష్‌బాబు కూడ బ్యాంకుకు సంబంధించిన లావాదేవిలు బయటి వ్యక్తులచే నిర్వహించే వ్యక్తి అని తెలిపారు. సైబర్ క్రైం వారికి ఈవిషయంపై ఫిర్యాదు చేశామని నిందితులను సైబర్ క్రైం గుర్తించిన వెంటనే వారికి న్యాయం జరుగుతుందని బ్యాంకు మేనేజర్ రాజేష్ తెలిపారు. పోయిన రూ.5లక్షల సొమ్ము తిరిగి నాకు వచ్చే విధంగా సత్వర న్యాయం చేయాలని బాధితుడు వెంకటేష్ బాబు అధికారులను కోరుతున్నారు.




# ఉచితంగా దీవంపథకం.. ఉచిత ప్రయాణం చేయించడమే మాలక్ష్యం..!




**నంద్యాల, మే 6, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో ఉన్న మహిళలందరికి అర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత దీపంపథకము ఇవ్వడమే మా లక్ష్యంని బిసి ఇందిరమ్మ అన్నారు. తన భర్త బిసి గెలుపే లక్ష్యంతో భర్తతో పాటు సమానంగా ప్రజలతో మమేకం అవుతు ముందుకు సాగుతున్న బిసి ఇందిరమ్మ ప్రబాతవార్తప్రతినిధి మాట్లాడుతూ.. 2014లో బిసి విజయం సాధించిన పిదప దీపం పెట్టిన కోడి కూసి ప్రతి పల్లె సిసిరోడ్డు వేయించాడని చెప్పారు. అలాగే ప్రతి గ్రామంలో మిరల్ వాటరు ప్లాంటు ఏర్పాట్లు చేసి ప్రజలు స్వచ్ఛమైన మంచి నీటి తాగాలని మంచి ఉద్దేశ్యంతో వాటిని నిర్మాణం చేపట్టామన్నారు. రైతు బాగుంటేనే దేశం సుబీత్సముగా ఉంటుందని నమ్మిన ఏకైక నాయకులు బిసి అందుకే దద్దనాగా చెరువకు యస్‌అర్‌బిసి నుండి పంపింగ్ చేయించి దానిన పునరుద్ధరించారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం దానిని నింపలేక రైతులు సాగునీటి కోసం విల విలలాడని చెప్పారు. 2024లో మీఅందరిక అశీర్వాదముతో తెలుగు దేశం పార్టి అదికారములోకి వస్తున్నదని చెప్పారు. అపుడు ఏదైతే దద్దనాల చెరువును నీరు లేక వెలవెల బోతుందో దానికి పూర్వవైభవము తెప్పించి అ ప్రాంత రైతులను అదుకుంటామని చెప్పారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం మహిళలకు రక్షణ పూర్తిగా కరువు అయిందని చెప్పారు. ఈ ప్రభుత్వం దిశ అన్నారు. దానికి దశ కూడా లేదన్నారు. ఉన్నవాడిదే రాజ్యాం అనే రీతిలో ఈ వైసిపి ప్రభుత్వం పాలన సాగిందని చెప్పారు. ఈవైసిపి ప్రభుత్వంనకు నూకలు చెల్లాయని ఇక కేవలము 6 రోజుఉల మాత్రమే సమయం ఉందని జోష్యం చెప్పారు. అంటు తర్వాత మనందరి ప్రభుత్వం చంద్రన్న రాజ్యం వస్తుందని మన ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీఠ వస్తునామని చెప్పారు. మన ప్రభుత్వంలో మహిళలకు రెండు సెంట్ల స్థలము ఇవ్వమే కాకుండా గృహనిర్మాణ పథకము కింద ఇల్లు మంజూరు చేయడము జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా మహిలలకు ద్వీపము పథకము కింద ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా అందించడము జరుతుందని చెప్పారు. అలాగే జిల్లా ఏ బస్సు ఎక్కి గమ్యానికి ఉచితంగా తీసుకునివెళ్లుతారని చెప్పారు. దీనికి తోడు మన ఇంట్లో 18 సంవత్సరాలు నిండి 60సంవత్సరాల వరకు నెలకు రూ 1500అందించడము జరుగుతుందని చెప్పారు. అలాగే వైసిపి పించను కేవలము 3500ఇస్తుందట అది కూడా 2028 250, 2029లో 250 ఇస్తుందని చెప్పారు. కాని మన చంద్రన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ 4000పించను అందిస్తామన్నారు. ఎన్నికల నోటిపికేషన్ వచ్చినప్పటి నుండి అంటేజూలై మాసమలో 3000కలిసి రూ 7000 పంపినీ మీ ఇంటివద్దనే చేస్తామన్నారు. అలాగే మన ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువకుంటున్న తల్లికి వందనము పేరుతో వారందరికి రూ 15000ఎలాంటి కోతులు లేకుండా అందిస్తామన్నారు. ఇక రైతుకు ఏడాదికి రూ 20000అరికథక సహాయం చేస్తామని చెప్పారు. అలాగే ఉద్యోగము వచ్చు వరకు పిల్లలకు నిరుద్యోగ బృతి కింద నెలకు రూ 3000అందిస్తామని చెప్పారు. అందుకే మీరంతా తెలుగు దేశం పార్టి అభ్యర్థి బిసి జనార్దనరెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తాం : మాండ్ర



**నందికొట్కూరుటౌన్, మే 6, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి రైతులను ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారని నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో సోమవారం కొత్తపల్లె గ్రామ వైసీపీ ఎంపీటీసీ అలీబాష, గువ్వలకుంట్ల వైసీపీ నాయకులు, కార్యకర్తలు మాండ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని దోచుకున్న వైసీపీ నాయకుల కళ్లు రైతుల ఆస్తులపై పడ్డాయని, ఎలాగైనా రైతుల వ్యవసాయ పొలాలను స్వాహా చేసేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను సిద్ధం చేశారన్నారు. రైతులు తమ ఆస్తులను కాపాడుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలన్నారు. రాష్ట్ర విభజన అనంతరం నాటి సీఎం చంద్రబాబునాయుడు అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేసి ఆ ప్రాంత రైతులతో మాట్లాడి రైతుల భాగస్వామ్యంతో దేశంలోనే గుర్తింపు వచ్చేలా రాజధాని అభివృద్ధికి కృషి చేశాడన్నారు. అయితే గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాజధాని విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పటికీ సరిచేసుకోలేక పోయిందన్నారు. ఒక్క రాజధాని కాకుండా మూడు రాజధానులను నిర్మిస్తామని హామీ ఇచ్చారని, ఐదేళ్ల పాలన ముగిసినా ఇంత వరకు ఈ రాష్ట్రానికి రాజధాని ఎక్కడ వుందో చెప్పలేని పరిస్థితికి తెచ్చారన్నారు. కర్నూలును న్యాయ రాజధాని చేస్తామని ప్రకటించినా అక్కడ అలాంటి ఏర్పాట్లు ఏమీ కూడా పూర్తి చేయలేకపోయారన్నారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయని వైసీపీ ప్రభుత్వం ల్యాండ్, శాండ్, మద్యం వ్యాపారాలపైనే దృష్టి సారించిందన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి పాలనలో ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మద్దిలేటి, జానకిరాముడు, కుమార్, మల్లయ్య, నాగన్న, సుంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ కమ్యూనిస్టులు



**కర్నూలుకలెక్టరేట్, మే6, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కర్నూలు వైఎస్సార్‌సీపీలోకి భారీగా టీడీపీ మరియు కమ్యూనిస్ట్ పార్టీల నుంచి కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండి ఇంతియాజ్ ఆధ్వర్యంలో చేరారు. కర్నూలు నగరంలోని 45వ వార్డు ప్రభుదాసు మరియు వారి మిత్ర బృందంతో కలిసి టీడీపీ కార్యకర్తలు 150 మంది వైసీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, కలెక్టర్‌గా అనుభవం ఉన్న ఇంతియాజ్ గారి ఆధ్వర్యంలో కర్నూలు అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతో టీడీపీని వీడి వైసీపీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ టీడీపీ కార్యకర్తలైన ప్రభుదాసు మరియు వారి మిత్ర బృందానికి వైసీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే కర్నూలు నియోజకవర్గ కమ్యూనిస్టులు సీపీఐ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌ఎన్ రసూల్, సీపీఐఎంఎల్ లిబరేషన్ నగర కార్యదర్శి షేక్ ఫకృద్దీన్, ఏఐవైఎఫ్ నగర మాజీ అధ్యక్షులు పి.గోపి, లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి.గోపిలు కర్నూలు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్, ఉమ్మడి కర్నూలు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షురాలు సత్యనారాయణమ్మల ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎస్‌ఎన్ రసూల్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వలంటరీ వ్యవస్థ కమ్యూనిస్టులకు పనిలేకుండా చేసిందని ప్రతిఒక్కరికి కావాల్సిన పనులను వలంటీర్లు చేస్తున్నారని కమ్యూనిస్టులు పేద ప్రజల కోసం పోరాడితే జగన్ సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలనకు కృషిచేస్తున్నారని తాము వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరడం జరిగిందన్నారు. వీరందరికి పార్టీ పెద్దలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ వామపక్షాలు ఏ విధంగా పేదల కోసం పోరాటాలు చేస్తున్నారో అధికారంలో ఉండే జగన్ కూడా పేదల కోసం పాటుపడుతూ వారికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటాలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కమ్యూనిస్టులను ఎంతగానో ఆకర్షించాయని జగన్ పేదల పక్షపాతని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. నగరంలోని పూలబజారు, బళ్లారి చౌరస్తా, ఇందిరాగాంధీ నగర్, కండేరి, వన్‌టౌన్ గని గల్లీ, బంగారుపేట ప్రాంతాల నుండి కార్యకర్తలు వైసీపీలో చేరడం జరిగింది.

## ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్..

**- కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఓటు..**

**- ఓటు హక్కును వినియోగించుకున్న ఉద్యోగులు..**



**కోసిగి, మే 6, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో మొదటి ఘట్టమైన పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు ఉత్సాహకరమైన వాతావరణంలో వినియోగించుకున్నారు.. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్లు డివిజన్ ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు.. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు దిశా నిర్ధేశం చేసారు.. ఇందులో భాగంగా ఆదోని నెహ్రూ మెమోరియల్ స్కూల్‌లో సోమవారం మొదటి రోజు సుమూరు 613 ఓటింగ్ జరగగా ఇతర జిల్లాలకు సంబందించి 58 ఓటింగ్ జరుగగా మొత్తం ఆదోని నియోజకవర్గంకు 671 పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పోలింగ్ జరిగినట్లు తెలిపారు.. అలాగే మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 502 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోగా ఇందులో 226 మంది బ్యాలెట్ ఓటింగ్ వేయగా 41 మంది హోం ఓటింగ్ పోలింగ్ అయినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివ్‌నారాయణ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన వారితో పాటు కర్నూలు జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న వవారు కూడా ఓటు హక్కును వినియోగించుకుంటున్నట్లు తెలిపారు.. ఇక అవసరమైతే 7, 8 తేదీలలోకూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.. ముఖ్యంగా ఓటర్ ఫెసిలిటేషసన్ కేంద్రంపై ఒత్తిడి తగ్గించేందుకు అన్ని నియోజకవర్గాలలో ఫిసిలిటేశన్ సెంటర్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12లోని లోపాలు వల్ల 13న జరిగే పోలింగ్‌లో సమస్యలు ఎదురవుతాయని అందుకే ఫెసిలిటేశన్ కేంద్రాల్లో ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఓటు హక్కు వినియోగానికి చర్యలు తీసుకుంటున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.. ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సిబ్బందితో ఈ ప్రక్రియను చేపట్టారు..

## టిడిపి అభ్యర్థి బుడ్డాను గెలిపించండి



**ఆత్మకూరు మే 6 ,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దివంగత మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా సీతారామిరెడ్డి, కుమార్తె బుడ్డా వైష్ణవిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఇందిరానగర్‌లో టిడిపి అభ్యర్థుల గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధిని వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి త్రాగునీరు, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. 16 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాల ప్రతి మహిళకు నెల నెల రూ.1500లు ఆర్థిక సహాయం, ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.